పత్రికాప్రకటన కాకినాడ, 20.5.2018

ఎయిడ్స్ వ్యాధితో మరణించిన వ్యక్తుల కుటుంబాలకు సంఘీభావ ఆసరా, ఎయిడ్స్ వ్యాధితో జీవిస్తున్నవారికి మానసిక ధైర్యం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.ఎం.చెంచయ్య కోరారు.

అంతర్జాతీయ దీప స్మృత్యంజలి దినం పురస్కరించి జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వరంలో ఆదివారం సాయంత్రం స్థానిక ఇంద్రపాలెం లాకుల సెంటరులోని అంబేత్కర్ విగ్రహం నుండి బాలాజి చెరువు నెహ్రూ విగ్రహం వరకూ కొవ్వొత్తుల మౌన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.ఎం.చెంచయ్య ప్రారంభించారు. నర్సింగ్ విద్యార్థులు, హెచ్ఐవితో జీవిస్తున్న వ్యక్తులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది పెద్ద ఎత్తున భాగస్వామ్యం వహించిన ఈ ర్యాలీ పురవీధుల గుండా మౌనంగా సాగింది. ఈ సందర్భంగా డియంహెచ్ఓ డా. చెంచయ్య మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాది కారణంగా చనిపోయిన వ్యక్తులను స్మరిసూ 1983 సంవత్సరం నుండి అంతర్జాతీయ దీప స్మృత్యంజలి కార్యక్రమాన్ని ఏటా మే 3వ ఆదివారం నాడు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఎయిడ్స్ ప్రభావిత ప్రజలకు సంఘీభావం ప్రకటించడంతో పాటు, అవగాహనతో వ్యాధి వ్యాప్తిని అరికట్టడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని ఆయన తెలిపారు. ఈ యేడు ఈ కార్యక్రమాన్ని - గతం నేర్పిన అనుభవాలతో, భవిష్యత్తులోనికి పయనిద్దాం- నినాదంతో చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో 2006 నండి 2018 వరకూ జిల్లాలో 73,922 మంది వ్యాధిగ్రస్తులను గుర్తించగా వీరిలో 59284 మంది చికిత్స కొరకు నమోదైయ్యారని, ఇందులో 29407 మంది ఏఆర్టి చికిత్స సేవలు పొందుతున్నారన్నారు. ఎయిడ్స్ రోగులకు ఫించన్లు, అంత్యోదయ కార్డులు, పిల్లలకు ఉపకారవేతనాలు జిల్లాలో అందించడం జరుగుతోన్నారు. ఎయిడ్స్ వ్యాధి సోకిన వారు మానసిక ధైర్యం కోల్పోకుండా ఏఆర్టి మందులు క్రమం తప్పకుండా వాడుతూ పౌష్టికాహారాన్ని తీకుకుంటే వారి జీవిత కాలన్ని పొడిగించుకోవచ్చున్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డియంహెచ్ఓ డా.యం.పవన్‌కుమార్, డిఎన్ఎంఓ డా.ఎం.రాఘవేంద్ర, జిల్లా నెట్‌వర్క్ ఆఫ్ పాజిటీవ్ పీపుల్, ఉమా మనోవికాస కేంద్రం, టార్గెట్ ఇంటర్వెన్షన్, లింక్ వర్కర్స్, సీ -ఫర్, వ్యాపాక్, ఎఫ్‌హెచ్ఐ-360 లింకేజెస్ తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)